"మధురమైన పిల్లలూ - తెలివైనవారిగా అయి నడుస్తూ-తిరుగుతూ ఎక్కడ సేవ ఉన్నా చేస్తూ ఉండండి, తండ్రి పరిచయాన్ని ఇవ్వండి, సేవ పట్ల అభిరుచి పెట్టుకోండి"

ప్రశ్న:- పిల్లల బుద్ధిలోకి ఏ విషయం వచ్చినట్లయితే తమదంతా సఫలం చేసుకోగలరు?

జవాబు:- ఇప్పుడు ఇదంతా సమాప్తం అవ్వనున్నది, రెండు గింజలు ఇవ్వడం ద్వారా తండ్రి నుండి మహళ్ళు లభిస్తాయి... ఎవరి బుద్ధిలోకైతే ఈ విషయం వస్తుందో, వారు తమదంతా ఈశ్వరీయ కార్యంలో సఫలం చేసుకుంటారు. పేదవారే బలిహారమవుతారు. తండ్రి దాత - వారు మీకు స్వర్గ రాజ్యాధికారాన్ని ఇస్తారు, తీసుకోరు.

గీతము:- ప్రియతమా, వచ్చి కలుసుకో... (ప్రీతమ్ ఆన్ మిలో...)

ఓంశాంతి. ప్రియతములు అనగా భక్తురాళ్ళు, వధువులు అనగా ప్రేయసులు. భక్తురాళ్ళు ప్రియతముడిని అనగా ప్రియుడిని పిలుస్తారు, పురుషులు మరియు స్త్రీలు, అందరూ కలిసి పిలుస్తారు. ఎంత లెక్కలేనంత మంది ఉన్నారు. పిలుస్తున్నారంటే, తప్పకుండా ప్రియతములకు ప్రియతముడు ఎవరో ఉన్నారని దీనితో ఋజువు అవుతుంది. ఓ పరమపిత పరమాత్మ రండి, మేము మిమ్మల్ని చాలా స్మృతి చేస్తున్నాము అని అందరూ ఒక్కరినే పిలుస్తారు. స్మృతిచిహ్నాలైతే ఎంతో మందివి తయారుచేస్తారు. ఇప్పుడు అవన్నీ మనుష్యుల స్మృతిచిహ్నాలు. లక్ష్మీ-నారాయణులు, సీతా-రాములు మొదలైన దేవతలను స్మృతి చేసేవారు కూడా చాలా మంది ఉన్నారు ఎందుకంటే మనుష్యుల కన్నా దేవతలు ఉన్నతమైనవారు, అందుకే మనుష్యులు దేవతలను పూజిస్తారు. నంబరువారుగా ఉన్నతమైనవారు మరియు నీచమైనవారు అయితే ఉండనే ఉన్నారు. ఇదైతే అందరికీ తెలుసు, ఉన్నతోన్నతమైనవారు అని భగవంతుడిని అంటారు, ఆ తర్వాత బ్రహ్మా, విష్ణు, శంకరులు, ఆ తర్వాత బ్రహ్మా మరియు జగదంబ. వారు ముఖ్యమైనవారు. ఉన్నతోన్నతమైన బాబా ద్వారా మనకు ఉన్నతోన్నతమైన వారసత్వం లభిస్తుందని కేవలం పిల్లల బుద్ధిలోనే ఉంది. కానీ ఆ తండ్రిని గురించి తెలియనే తెలియదు. ఎప్పుడైతే తండ్రి వస్తారో, అప్పుడే వచ్చి తమ పరిచయాన్ని ఇస్తారు. తండ్రి అంటారు, నేను పిల్లలైన మిమ్మల్ని తప్ప వేరెవ్వరినీ కలవలేను. చాలామంది వస్తారు, మహాత్మ గారిని కలవాలి అని అంటారు. ఇక్కడైతే అలాంటి విషయమే లేదు. ఇక్కడ తండ్రి మరియు పిల్లల సంబంధం ఉంది. ఇకపోతే, ఎవరికైనా ఏదైనా పని ఉంటే, అది వేరే విషయము. తండ్రి మురళిని కూడా పిల్లల ఎదురుగానే నడిపిస్తారు. వారు అందరికీ ఫాదర్ అని ప్రదర్శినీలలో కూడా మీరు ఋజువు చేసి తెలియజేస్తారు. మనుష్యులైతే, వారు నామ రూపాలకు అతీతమైనవారు అని అంటారు. మీరు చెప్తారు, వారికి పేరు కూడా ఉంది, రూపం కూడా ఉంది, దేశం కూడా ఉంది, చిత్రం కూడా ఉంది అని. వారిని పిలుస్తారు కూడా, కనుక ఆత్మలు ఎలాగైతే వస్తాయో, అలాగే పరమాత్మ కూడా వస్తారు. శివుని మందిరాలలో కూడా ఎద్దును చూపిస్తారు. దానిని నందీగణము అని అంటారు, కనుక శివ పరమాత్మ వస్తారు అన్నది దీనితో ఋజువు అవుతుంది. మరి వారు అసలు రానే రాలేరు అని ఎందుకు అంటారు. మనుష్యులు ఎంత మూర్ఖులుగా ఉన్నారు, ఎద్దు భృకుటిలో శివుడిని చూపిస్తారు, పరమాత్మ కూడా తప్పకుండా భృకుటి మధ్యలో ఉంటారు. భగవంతుడికి కూడా రావాల్సి ఉంటే తప్పకుండా భృకుటి మధ్యలోనే వస్తారు. ఇప్పుడు ప్రదర్శినీలలో మీరు ఇది కూడా అర్థం చేయించవచ్చు, నందీగణము అని ఎవరిని అంటారు అని. తండ్రి అంటారు, నేను పిల్లలకే అర్థం చేయిస్తాను. మనుష్యులు గాడ్ ఫాదర్ అని అంటారు, కానీ ఫాదర్ పేరు ఏమిటి? ఎవ్వరూ చెప్పలేరు. లౌకిక ఫాదర్ పేరునైతే వెంటనే చెప్తారు. శివబాబాకు పేర్లు కూడా చాలా పెట్టారు. వాస్తవానికి పేరు అయితే ఒక్కటే ఉండాలి. తండ్రే ఈ అన్ని విషయాల యొక్క ప్రకాశాన్నిస్తారు. మనుష్యులైతే ఈ సమయంలో తుచ్ఛ బుద్ధి కలవారిగా అయిపోయారు. అల్ఫ్ (భగవంతుడు) గురించి అర్థం చేసుకోరు. వేద శాస్త్రాలు మొదలైనవి చదవడము - ఇది భక్తి మార్గము. భక్తితో భగవంతుడు లభిస్తారని భావిస్తారు. భక్తులు కూడా మనుష్యులే. వారికి భగవంతుడు అయితే తప్పకుండా లభించనున్నారు కానీ ఎప్పుడు లభిస్తారు... ఇది ఎవ్వరికీ తెలియదు. భక్తి మార్గంలో ఎవరికైనా సాక్షాత్కారం జరిగితే, ఇక భగవంతుడు లభించేసారు, దీనితో ముక్తిని పొందేసాము అని భావిస్తారు ఎందుకంటే భగవంతుడు ఎప్పుడైతే కలుస్తారో, అప్పుడు ముక్తినే ఇస్తారు. వారు ఉన్నదే అందరికీ ముక్తి మరియు జీవన్ముక్తిని ఇచ్చేటువంటి దాత, పతితుల పావన కర్త, దుఃఖహర్త, సుఖకర్త...

తండ్రి ఉన్నదే దాత. రెండు గింజలకు బదులుగా మహళ్ళను ఇచ్చేస్తారు. మొత్తం స్వర్గం యొక్క రాజ్యాధికారాన్ని ఇచ్చేస్తారు. బాబా అంటారు, ఇప్పుడు అంతా సమాప్తం అవ్వనున్నది. అందుకే, ఈ కార్యంలో వినియోగించి సఫలం చేసుకోండి. మీకు రిటర్న్ భవిష్యత్తులో లభిస్తుంది. షావుకార్లేమీ తండ్రిని పొందలేరు. బలిహారమవ్వలేరు. పేదపిల్లలే బలిహారం అవుతారు. ఒకవేళ ఎవరైనా తెలివైనవారైతే, మార్గంలో నడుస్తూ కూడా సేవను చేయగలరు. నడుస్తూ-నడుస్తూ మొదట ఎవరికైనా మిత్రునిగా అయిపోవాలి, తర్వాత కూర్చొని జ్ఞానాన్ని వినిపించాలి. జ్ఞానం పూర్తిగా సహజము. కేవలం అడగండి, పరమపిత పరమాత్మ పేరును ఎప్పుడైనా విన్నారా. ఎంతటి ఫస్ట్ క్లాస్ విషయము. పరమపిత అని అనడంతో వారు అందరికీ తండ్రి అవుతారు. ఎలాగైతే తేలు మెత్తని వస్తువును చూస్తే కుడుతుంది. మీరు కూడా ఈ వ్యాపారాన్నే చేయండి, అందరికీ రాజయోగాన్ని కూడా నేర్పించండి, అప్పుడు సత్యయుగంలో రాకుమార-రాకుమారీలుగా అవుతారు. అక్కడ మీకు సుందరమైన పిల్లలు జన్మిస్తారు. కనుక తండ్రి నుండి వారసత్వం తీసుకోవాలి అని అర్థం చేయించాలి. ఇందులో అంతా బుద్ధికి సంబంధించిన విషయము. ఇకపోతే, సాక్షాత్కారాలైతే సాధారణ విషయము. ఒకరికి ఒకలా సాక్షాత్కారం జరుగుతుంది, ఇంకొకరికి ఇంకోలా... అది కూడా లక్ష్యాన్ని-ఉద్దేశ్యాన్ని తెలియజేసేందుకు జరుగుతుంది. బాబా అంటారు, మీరు నన్ను స్మృతి చేసినట్లయితే మరియు పవిత్రంగా ఉన్నట్లయితే ఇటువంటి పదవిని పొందుతారు. కలిసి ఉంటూ పదవిని పొందడము - ఇది పెద్ద గమ్యము. ఇతర సాంగత్యాలు తెగిపోయి, ఒక్కరితో సాంగత్యం జోడించబడాలి... ఇందులోనే శ్రమ ఉంది. సన్యాసులైతే అంతా విడిచిపెట్టి వెళ్ళిపోతారు. ఇక్కడైతే కలిసి ఉంటూ బుద్ధిలో ఉంచుకోవాలి - ఈ పాత ప్రపంచం సమాప్తమయ్యే ఉంది, మనం తిరిగి వెళ్ళాలి, తర్వాత మనం స్వర్గంలోకి వచ్చి రాజ్యం చేస్తాము అని. ఇప్పుడు పాత ప్రపంచం యొక్క వినాశనమైతే జరగాల్సిందే. ఇది బుద్ధిలో ఉంచుకొని పురుషార్థం చేయాలి. 8 గంటలు ఈ స్మృతి యొక్క సేవలో ఉండండి. ఇది ఎలా జరగగలదు అని కొందరు అడుగుతారు. భక్తి మార్గంలో ఎవరైతే కృష్ణుని భక్తులో, వారు కూడా అన్ని వైపుల నుండి బుద్ధిని తొలగించి ఒక్క కృష్ణుడినే స్మృతి చేస్తూ ఉండి ఉండవచ్చు. ఎవరైనా రాముని భక్తులుగా ఉంటే, అచ్ఛా, రాముడిని స్మృతి చేయండి. రాముని రాజధానిని స్మృతి చేయండి, అది కూడా ఎప్పుడైతే నిరంతరం స్మృతి చేస్తారో, అప్పుడు అంత మతి సో గతి ఏర్పడుతుంది. రాముడిని స్మృతి చేస్తూ రాముని రాజధానిలోకి వెళ్ళాలి, ఇది కూడా శ్రమ. ఇటువంటి శ్రమను నేర్పించేవారు ఎవ్వరూ లేరు. ఎవరైతే అంతిమ సమయంలో స్త్రీని స్మరిస్తారో... అని శ్లోకం కూడా ఉంది. ఒకవేళ ఎవరైనా సన్యాసి లేక గురువు ఉన్నా, వారు కూడా గుర్తు చేయాల్సి ఉంటుంది, అప్పుడు అంత్యకాలములో తలచుకున్నదానిని బట్టి గతి ఏర్పడుతుంది. ఎక్కడికి వెళ్ళాలనుకుంటున్నారు అని ముందు అడగండి. తిరిగి అయితే వెళ్ళాలి, కానీ ఎక్కడికి? ఎందుకంటే భక్తి ద్వారా ఒక్కరితోనే బుద్ధిని జోడించగలిగే శక్తి లభించదు. సర్వశక్తివంతుడైతే ఒక్క పరమపిత పరమాత్మనే కదా. వారి పాత్రే నిశ్చయించబడి ఉంది. ఉన్నతోన్నతమైనవారు తండ్రి, వారిని స్మృతి చేసినట్లయితే వారి దేశంలోకి వెళ్తారు. సన్యాసులను దేవతలు అని కూడా అనలేరు. వారు రావడమే ద్వాపరంలో వస్తారు. భగవంతుడు స్వయంగా వచ్చి అంటారు - పిల్లలూ, నన్ను స్మృతి చేయండి అని మరియు సృష్టి చక్రం గురించి కూడా అర్థం చేయిస్తారు, దీనితో మీరు చక్రవర్తీ రాజుగా అవుతారు. ఈ జ్ఞానాన్ని తండ్రే అర్థం చేయిస్తారు. చిత్రాలపై మీరు అర్థం చేయించవచ్చు. ఉన్నతోన్నతమైనవారు నిరాకార భగవంతుడు, వారు మూలవతనంలో ఉంటారు. అది కూడా ఉన్నతోన్నతమైనది, దేవతలైన మనం కూడా అక్కడే ఉంటాము. సూక్ష్మవతనంలో సూక్ష్మదేవతలు ఉంటారు. అక్కడ సృష్టి చక్రం ఉండదు. మళ్ళీ కిందకు వస్తే, లక్ష్మీనారాయణుల మందిరాలలో అన్నింటికన్నా ఎక్కువ ఆర్భాటం ఉంది. జగదంబ, జగత్పితల మందిరాలలో ఇంతగా ఉండదు. జగదంబదైతే పూర్తిగా సాధారణమైన మందిరము. మీరు లక్ష్మీ-నారాయణుల మందిరాన్ని కూడా చూడండి, జగదంబది కూడా చూడండి - రాత్రికి-పగలుకు ఉన్నంత తేడా ఉంది. జగదంబనే లక్ష్మిగా అవుతారని మనుష్యులకు తెలియదు. మీకు తెలుసు - వీరు కూడా అతి సాధారణమైనవారు కనుక వీరి మందిరాలు కూడా అతి సాధారణంగానే తయారుచేసారు. కనుక చిత్రాలు కూడా సాధారణమైనవి తయారుచేసారు. జగదంబను అక్కడక్కడ నల్లగా కూడా తయారుచేస్తారు. సంగమంలో మేము ఈ రాజయోగాన్ని నేర్చుకొని భవిష్యత్తులో ఎంత సుందరమైన శ్రీ లక్ష్మి, శ్రీ నారాయణునిగా అవుతామని ఇప్పుడు మీకు తెలుసు. బ్రహ్మా ద్వారా స్థాపన అని రాయబడి ఉంది కూడా, అది జ్ఞానంతోనే జరుగుతుంది. ఇకపోతే, గోముఖము ద్వారా అమృతం మొదలైన వెలువడడమనే విషయాలేవీ లేవు. కృష్ణుడికి కూడా సంగమంలో బాబా వారసత్వాన్ని ఇస్తారు. సంగమం అయిన కారణంగా వారు శివునికి బదులుగా కృష్ణుని పేరు రాసేసారు. జగదంబనే లక్ష్మిగా అవుతారని మరియు లక్ష్మినే 84 జన్మలు తీసుకొని జగదంబగా అవుతారని ఇప్పుడు మీకు తెలుసు. ఇది బ్రహ్మా యొక్క కులము. తర్వాత దైవీ కులంగా అవుతుంది. దైవీ కులం వారు మళ్ళీ 84 జన్మలను తీసుకుంటారు, అంతిమంలో వచ్చి శూద్ర కులం వారిగా అయిపోతారు. ఇవి ఎంత మంచి-మంచి విషయాలు. ధారణ జరగకపోతే మంద బుద్ధి కలవారు అని అంటారు. తమకు తామే క్లాస్ చేసుకోగలిగే సెంటర్లు చాలా

ఉన్నాయి. గాడ్ ఫాదర్ అంటారు - చురుకైన బుద్ధి కల విద్యార్థులుగా అవ్వండి. సర్వీసబుల్ పిల్లలను ఎంతగా గుర్తు చేస్తారు, పిలుస్తారు. తండ్రి కూడా అటువంటి పిల్లలను గుర్తు చేస్తారు. స్కూల్ లో కొందరు చురుకైన బుద్ధి కలవారిగా, కొందరు మందబుద్ధి కలవారిగా అయితే ఉండనే ఉంటారు. వాస్తవానికి అందరూ పిల్లలే. కానీ కొందరు ఎన్ని పాపాలు చేసి ఉన్నారంటే, ఇక పుణ్యాత్ములుగా అవ్వలేరు. పదే-పదే పడిపోతూ ఉంటారు. ఎంతటి గుప్తమైన సంతోషముండాలి. అంధుల చేతికర్ర అయితే కేవలం బాబానే, వేరెవ్వరూ అవ్వలేరు. ఓ ప్రభు, అంధులకు చేతికర్ర నీవే. ఇక్కడ ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా మెడిసిన్ ఇవ్వడం జరుగుతుంది. జ్ఞాన నయనహీనులను అంధులు అని అంటారు. కలియుగం యొక్క రాత్రిలో శివబాబా వస్తారు. కృష్ణ రాత్రి అని అంటారు కనుక శివునికి కూడా రాత్రి ఉంది. ఇప్పుడు శివుడైతే పరమాత్మ, వారి రాత్రి ఏమిటి?

కలియుగ అంతిమము మరియు సత్యయుగ ఆదినే రాత్రి అని అంటారని మీకు తెలుసు. భక్తి మార్గం యొక్క దెబ్బలు తింటూ అందరూ విసిగిపోయారు లేదా పరమాత్మ అంతము లేనివారు అని అంటారు లేదా మేమే పరమాత్మ అని అంటారు. ఎంతగా అర్థం చేయించడం జరుగుతుంది. కొందరికి సేవ పట్ల చాలా అభిరుచి ఉంటుంది. బాబాకు కూడా అభిరుచి ఉంది కానీ బాబా ఎక్కడికి వెళ్ళాలి, ఈ నియమం లేదు. కొడుకు తండ్రిని ప్రత్యక్షం చేస్తాడు. పిల్లలైతే చాలా మంది ఉన్నారు. చాలా మంది వస్తూ ఉంటారు కూడా. క్యూలో బయట కూర్చుండిపోతారు. పోప్ వచ్చారు, ఎంతమంది మనుష్యులు వెళ్ళారు. వీరైతే అందరికీ తండ్రి. వీరు పోప్ కు కూడా సద్గతినిచ్చేవారు. సత్యాతి-సత్యమైన ఆశీర్వాదాలను ఇచ్చేవారు తండ్రి మాత్రమే. వారు అసత్యపు ఆశీర్వాదాలు ఇస్తారు. బి.కె.లైతే అందరికీ ఆశీర్వాదాలు ఇవ్వాలి. అర్థం చేసుకోని కారణంగా, మేము ఆశీర్వాదాలను ఇస్తున్నామని అవతలి వారు భావిస్తారు. ఇక్కడికైతే వస్తారు, ఆశీర్వాదాలు తీసుకునేందుకు యోగ్యులా కాదా అని చూడడం జరుగుతుంది. పరమపిత పరమాత్మ బుద్ధిలో ఏదైతే ఉందో, అది ఇంకెవ్వరి బుద్ధిలోనూ లేదు. తండ్రి అంటారు, వీరు వచ్చినట్లయితే మేము వీరికి ముక్తి-జీవన్ముక్తిని ఇస్తాము. మనుష్యుల నుండి దేవతలుగా చేస్తాము. స్వర్గం యొక్క అంటు కట్టబడాల్సిందే. ఏ విధమైన అంటు కట్టబడుతుంది అనేది మనం అర్థం చేసుకుంటాము. ఎవరైనా వస్తే, ముక్తి-జీవన్ముక్తిని ఇవ్వాలని మీరు కూడా భావించండి. మాకు ముక్తి కావాలి అని అంటారు. అచ్చా - ముక్తిధామాన్ని స్మృతి చేసినట్లయితే ముక్తి లభిస్తుంది. తండ్రిని స్మృతి చేసినట్లయితే అంత మతి సో గతి ఏర్పడుతుంది. అచ్చా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తక్కువలో తక్కువ 8 గంటలు ఈ స్మృతి యొక్క సేవలో ఉండాలి. కలిసి ఉంటూ కూడా ఇతర సాంగత్యాలను తెంచి ఒక్కరితోనే సాంగత్యాన్ని జోడించే శ్రమ చేయాలి.

2. చురుకైన బుద్ధి గల విద్యార్థులుగా అవ్వాలి, మందబుద్ధి గలవారిగా అవ్వకూడదు. తండ్రి సమానంగా అంధులకు చేతికర్రగా అయ్యి అందరికీ ముక్తి-జీవన్ముక్తులకు మార్గాన్ని తెలియజేయాలి.

వరదానము:- అల్పకాలికమైన ఆధారాల తీరాలను వదిలి తండ్రిని ఆధారంగా చేసుకునే యథార్థ పురుషార్థీ భవ

అల్పకాలికమైన ఆధారాల ఆధారాన్ని తీరంగా చేసుకున్నారు, ఆ అల్పకాలికమైన ఆధారాల తీరాలను ఇప్పుడు వదిలేయండి. ఎప్పటివరకైతే ఈ తీరాలు ఉంటాయో, అప్పటివరకు తండ్రి ఆధారము సదా అనుభవమవ్వజాలదు మరియు తండ్రి ఆధారము ఉండదు కావున హద్దు తీరాలను ఆధారంగా చేసుకుంటారు. అల్పకాలికమైన విషయాలు మోసం చేస్తాయి, అందుకే సమయం యొక్క తీవ్రగతిని చూస్తూ ఇప్పుడు ఈ తీరాల నుండి తీవ్రంగా ఎగిరి సెకండులో దాటండి - అప్పుడు యథార్థ పురుషార్థి అని అంటారు.

స్లోగన్:- కర్మ మరియు యోగం యొక్క బ్యాలెన్స్ పెట్టడమే సఫల కర్మయోగులుగా అవ్వడము.